**Training on Mushroom Cultivation, 2024**

A three days hands on training with Mushroom cultivation was conducted on 15th to 17th February, 2024 by KL College of Agriculture.













ప్రజాశక్తి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిధులు

**పుట్టగొడుగుల పెంపకంపై కెఎల్‌యులో శిక్షణ**

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని కెఎల్ వ్యవసాయ కళాశాల అధ్వర్యంలో గురువారం పుట్టగొడుగుల పెంపకంపై హ్యాండ్స్-ఆన్ ట్రెనింగ్ పేరుతో మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రముఖ పుట్టగొడుగుల పెంపకం శిక్షకులు తోట జయచంద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తనుశ్రీ మష్రూమ్స్ అనే సంస్థ ద్వారా వ్యవసాయ విభాగ విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకం గురించి అవగాహన కల్పించారు. కెఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. రత్న ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ భూభాగంలో పుట్టగొడుగుల పెంపకం యొక్క ఆవశ్యకత గురించి వివరించి చెప్పారు. వ్యవసాయ పద్ధతులు మరియు ఆహార భద్రత రెండింటిపై సానుకూల ప్రభావం చూపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విసి డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రొఫెసర్ ఎవిఎస్ ప్రసాద్, వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Date: 2024-02-16, Edition:Guntur, Pg.No: 7
Source: https://epaper.prajasakti.com



ఆంధ్రప్రభ

**కేఎల్‌యూలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ శిబిరం**

తాడేపల్లి,ఫిబ్రవరి15(ప్రభన్యూస్) : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని కెఎల్ వ్యవసాయ కళాశాల అధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై మొట్టమొదటి హ్యాండ్స్-ఆన్ ట్రెనింగ్ పేరుతో మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ప్రముఖ పుట్టగొడుగుల పెంపకం శిక్షకులు తోట జయచంద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తనుశ్రీ మష్రూమ్స్ అనే సంస్థ ద్వారా వ్యవసాయ విభాగ విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కెఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. రత్న ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ భూభాగంలో పుట్టగొడుగుల పెంపకం యొక్క ఆవశ్యకత గురించి వివరించి చెప్పారు. స్థిరమైన వ్యవసాయ పద్ధతులు మరియు ఆర్థిక సాధికారత యొక్క సామర్థ్యాన్ని వివరించారు. పుట్టగొడుగుల పెంపకం యొక్క మధ్యం స్థాయి డిసిప్లినరీ స్వభావం, జీవశాస్త్రి జీవావరణ శాస్త్రి పోషకాహారంతో దాని సంబంధాల గురించి వివరించారు. వ్యవసాయ పద్ధతులు మరియు ఆహార భద్రత రెండింటిపై సానుకూల ప్రభావం చూపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ సమగ్ర విద్యకు కళాశాల కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఆధునిక వ్యవసాయ విధానాలలో వచ్చిన మార్పుల గురించి వివరించారు. పుట్టగొడుగుల పెంపకం యొక్క అవకాశాలనుఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్థసారథి వర్మ ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ డాక్టర్ ఎస్ వెంకట్రామ్ రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు, ఎంహెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. బుచ్చి నాయుడు, ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్. పి. అవినాష్, డాక్టర్. ఎం. ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

16/02/2024 | Guntur | Page : 2
Source : http://epaper.prabhanews.com/






సాక్షి

# కేఎల్‌యూలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

**తాడేపల్లిరూరల్:** ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తరగతులను గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టగొడుగుల పెంపకం శిక్షకులు తోట జయచంద్ హాజరయ్యారు. తనుశ్రీ మష్రూమ్స్ సంస్థ ద్వారా వ్యవసాయ విభాగ విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకం గురించి అవగాహన కల్పించారు. కేఎల్‌యూ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్, భారతదేశ వ్యవసాయ భూభాగంలో పుట్టగొడుగుల పెంపకం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ శిక్షణ తరగతులు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక వ్యవసాయ విధానాలలో వచ్చిన మార్పులను విద్యార్థులకు వివరించామని, పుట్టగొడుగుల పెంపకం యొక్క అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ ఎం.కిషోర్‌బాబు, లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. బుచ్చినాయుడు, ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్ పి.అవినాష్, డాక్టర్ ఎం.ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.



**కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రత్నప్రసాద్ బాబు, డాక్టర్ బాలకృష్ణ**

16/02/2024 | Guntur(Mangalagiri) | Page : 11
Source : https://epaper.sakshi.com/